బతుకమ్మ పండుగ

# శుభాకాంక్షలు



ముఖ్యమంత్రి
ఎ. రేవంత్ రెడ్డి

7 పేజీలో...




ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శనివారం 10-10-2026 పేజీలు : 16

# భవిష్యత్ అవసరాలకు తగినట్లు ప్రజా రవాణా

- ఆధునిక సాంకేతికతకు పెద్ద పీట వేయాలి
- కేటీఆర్ చుట్టూ మరింత సజావుగా రాకపోకలు
- రీసైకిల్డ్ వాటర్ వినియోగంపై పూర్తి స్థాయి అధ్యయనం
- క్యూర్ పరిధిలో పనుల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: భవిష్యత్ అవసరాలకు తగినట్లు క్యూర్ పరిధిలో ప్రజా రవాణా సదుపాయాలు మెరుగుపర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. క్యూర్ పరిధిలో ప్రజా రవాణా మెరుగు, వివిధ రహదారుల అనుసంధానత, రీసైకిల్డ్ వాటర్ వినియోగంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ నగరంలో విపరీతమైన రద్దీ ఉన్న ప్రాంతాల్లో పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ (ప్రా) సిస్టమ్ ఏర్పాటుకు అవసరమైన అంశాలపై అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కువ మంది ప్రజలు రవాణా సాగించే ప్రదేశాలతో పాటు వివిధ కర్మాగారాల్లో పని చేసే కార్మికులు, ఉద్యోగులు



9 పేజీలో...



## నాణ్యతలో రాజీ పడొద్దు..

### అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 09 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ పట్టణంలోని 18వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష పర్యటించి, అక్కడ కొనసాగుతున్న సీసీ రోడ్లు, నాలీలు, కల్వర్టుల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణతో కలిసి పనుల పురోగతిని సమీక్షించిన ఆమె, కాంట్రాక్టర్‌కు పలు కీలక సూచనలు చేశారు.

నిర్మాణ పనుల్లో ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు తప్పకుండా పాటించాలని, నాణ్యమైన సిమెంట్, ఇసుకతో పాటు ఇతర సామగ్రిని వినియోగించాలని స్పష్టం చేశారు. సీసీ రోడ్లు, నాలీలు మరియు కల్వర్టులను పటిష్టంగా నిర్మించి ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడేలా చూడాలని ఆదేశించారు. అభివృద్ధి పనులను స్వయంగా వచ్చి పరిశీలించడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రతి పనిని నిరంతరం పర్యవేక్షిస్తామని చైర్‌పర్సన్ తెలిపారు.

## దసరా పండుగొచ్చే.. కారోబార్లకు శుభవార్త తెచ్చేనా..!

3 పేజీలో...

- ఏళ్ల సేవలకు గుర్తింపు ఎప్పుడు.?
- రెగ్యులరైజేషన్ పై నిర్ణయం ఎప్పుడు.?
- మంత్రి సీతక్క వద్ద ఫైలుపై ఆశలు..
- 51జీవో నుంచి మినహాయింపుపై ఎదురుచూపులు




## ఆర్టీసీ ఎన్నికలు ప్రశాంతం..

ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న కార్మికులు

- పట్టణంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో కొనసాగుతున్న పోలింగ్
- కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిన యాజమాన్యం మరియు పోలీసులు
- సాయంత్రం 5 గంటల వరకు ముగియనున్న ఓటింగ్ ప్రక్రియ

14 పేజీలో...

## పాఠశాల ఆవరణలో పరిశుభ్రతకు చర్యలు




13 పేజీలో...



## పాఠశాల విద్యార్థులకు బట్టల పంపిణీ

చేగుంట మండలం అక్టోబర్ 10 విజన్ ఆంధ్ర : మెదక్ జిల్లా చేగుంట మండలంలోని బి.కొండాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డ్రెస్ పంపిణీ చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి . ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దే పాఠశాల మంచి విద్యార్థినించి ఉపాధ్యాయులు ఉండడంతో విద్యార్థులు మంచిగా చదువుకొని ముందు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు బికొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి రాజిరెడ్డి ,చేగుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, బి కొండాపూర్ ఉప సర్పంచ్,మాజీ సర్పంచ్ బాల్నర్స్,మాజీ ఎంపీటీసీ నవీన్, పాలక వర్గం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత కమిటీకి కౌన్సిలర్ సౌజన్య రూ.లక్ష విరాళం

బెల్లంపల్లి అక్టోబర్ 9 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డు రవీంద్రనగర్ దుర్గామాత కమిటీకి కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ దంపతర్లు ఒక లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. గత నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి మొక్కుకున్న మొక్కు నెరవేరడంతో ఈ ఏడాది నవరాత్రులను పురస్కరించుకుని విరాళం అందించినట్లు వారర్నీ తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సౌజన్య మాట్లాడుతూ.. దుర్గామాత ఆశీస్సులు, రవీంద్రనగర్ ప్రజల ఆదరణతోనే తాను కౌన్సిలర్గా భారీ మెజారిటీతో విజయం సాధించానని పేర్కొన్నారు.

విజయ్ కుమార్ మాట్లాడుతూ, అమ్మవారి దీవెనలు వార్డు ప్రజలందరిపై, తమ కుటుంబంపై ఉండాలని కోరుకుంటున్నట్లు



తెలిపారు. రవీంద్రనగర్ను అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నేడే ఎంగిలిపూల బతుకమ్మ

### -తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ సంబరాలు

నల్లబెల్లి,అక్టోబర్ 9(విజన్ ఆంధ్ర): తెలంగాణ ఆడపడుచులు ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండుగ నేడు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభం కానుంది. తొమ్మిది రోజులపాటు సాగే ఈ పూల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది.బతుకమ్మ వేడుకల్లో భాగంగా మహిళలు తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఒకచోట చేరి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకుంటారు.ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే వేడుకలు సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులపాటు కొనసాగుతాయి. ప్రతి రోజూ ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తూ అమ్మవారిని పూజించడం ఆనవాయితీ. ప్రకృతిలో లభించే పూలను పూజించడం ద్వారా ప్రకృతి పరిరక్షణ ప్రాధాన్యతను ఈ పండుగ చాటిచెబుతుంది.బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకునే ఆధ్యాత్మిక వేడుకగా ప్రసిద్ధి చెందింది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు బతుకమ్మ సందడి నెలకొనడంతో తెలంగాణ పల్లెలు పూల పరిమళాలతో పండుగ శోభను సంతరించుకోనున్నాయి.

# సిద్ధిపేట జిల్లా ఆవిర్భావానికి పదేళ్లు

### పదేండ్ల పండుగకు తరలిరావాలి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 9 : సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 11న నిర్వహించే పదేండ్ల పండుగ సభకు హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటు, రాబోయే పార్టీ కార్యక్రమాలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ,సిద్ధిపేట జిల్లా ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించే పదేండ్ల పండుగ కార్యక్రమానికి ఈ నెల 11వ తేదీన హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట హుస్నాబాద్ పట్టణంలోని నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటించి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తానని తెలిపారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ప్రతి గ్రామంలో గ్రామ శాఖ



అధ్యక్షుల ఎన్నికలు నిర్వహించడంతో పాటు, గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తానని వెల్లడించారు.

నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తల సమక్షంలోనే గ్రామ శాఖల కమిటీల ఏర్పాటు ప్రక్రియను చేపడతానని తెలిపారు. పార్టీ సంస్థాగత బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ, గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను చురుకుగా కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ కమిటీల ఏకగ్రీవ ఎన్నిక

నల్లబెల్లి, అక్టోబర్ 8(విజన్ ఆంధ్ర):మండలంలోని మేడేపల్లి, రాంపూర్, ఆసరవెల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీలను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మేడేపల్లి, రాంపూర్ అధ్యక్షుడిగా తడక రాజు, ప్రధాన కార్యదర్శిగా రాతిపెల్లి సందీప్, ఆసరవెల్లి అధ్యక్షుడిగా పత్యం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఆకారపు యశ్వంత్ ఎన్నికయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పురుషోత్తం సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా సేవా సంకల్ప్ అభియాన్

సదాశివపేట :విజన్ ఆంధ్ర : భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కర్ణం ఆదిత్య, యువమోర్చా అధ్యక్షుడు కాశీనాథ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా సదాశివపేట మండలంలోని నందికంది గ్రామంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ రాజకీయంలో 25 సంవత్సరాలుగా రాణించడం, నిరంతరం ప్రజాసేవ కార్యక్రమంలో ముందుండే వ్యక్తి నరేంద్ర మోదీ అని అన్నారు.

అనంతరం మండలాధ్యక్షుడు కరణం ఆదిత్య మాట్లాడుతూ ఈ రక్త దాన కార్యక్రమంలో సుమారుగా 80 మంది రక్తము ఇవ్వడం జరిగిందన్నారు.

అన్ని దానాల కన్నా రక్తదానమే మిన్న అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొవూరి సంగమేశ్వర్, జిల్లా జనరల్ సెక్రటరీలు మాణిక్ రావు, రాజశేఖర్ రెడ్డి, బీజేవైఎం



జిల్లా ప్రెసిడెంట్ బొర్రా ప్రవీణ్, బీజేవైఎం స్టేట్ ట్రెజరర్ నరేన్ దేశ్‌పాండే, మండల్ ఇంచార్జ్ ద్వారక రవి, జనరల్ సెక్రటరీలు భరత్, హరీష్, నాయకులు శ్రీకాంత్, సుభాష్, జగన్నాథ్ రెడ్డి, నాగరాజ్, దుర్గారాజ్, వేణు, శ్రీశైలం, ప్రసాద్, పాండు, శేఖర్, మధు, పవన్, ముకేష్, శ్రీకృష్ణ, బూత్ అధ్యక్షులు రాజ్‌కుమార్, రవికృష్ణలతో పాటు నందికంది గ్రామస్థులు, బిజెపి మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగంలో సేవలకు గుర్తింపు..

## -సిద్ధి నరసయ్యకు ఘన సన్మానం

బైంసా : అక్టోబర్ 09: విజన్ ఆంధ్ర : విద్యారంగానికి విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి గౌరవించాలనే ఉద్దేశంతో అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండలంలోని రబింద్ర ఉన్నత పాఠశాలలో తెలుగు సీనియర్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సిద్ధి నరసయ్యను ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. ట్రస్ట్ అధినేత, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా రబింద్ర స్కూల్ ప్రిన్సిపాల్ అనంవర్ సాయినాథ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలోనూ ఉపాధ్యాయులు ముఖ్యపాత్ర పోషిస్తారని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను



గుర్తించి సత్కరించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఉపాధ్యాయుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రోత్సాహాన్ని ఇస్తాయని అన్నారు.



## ముధోల్ ప్రభుత్వ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ముధోల్ : అక్టోబర్ 9 : విజన్ ఆంధ్ర: ముధోల్ ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కళాశాలలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పే ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యతాభావాన్ని పెంపొందిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కేరళ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 9 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక కేరళా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, మహిళలు ఆడుతూ పాడుతూ పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు,అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగను మనం ప్రకృతిని ప్రేమించడం, పూలను గౌరవించడం, మన సాంప్రదాయం కాపాడుకోవడం నేర్పిస్తుందని పాఠశాల చైర్మన్ ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ పేర్కొన్నారు. విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, మహిళలకు బతుకమ్మ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మరియు ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ సెక్రటరీ, కరస్పాండెంట్ అలే శైలేందర్ విద్యార్థులు, ఉపాధ్యాయురాళ్ళు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో రాష్ట్రస్థాయి గట్కా పోటీలు

**- రేపటి నుంచి మూడు రోజుల పాటు 70వ ఎస్‌జీఎఫ్ తెలంగాణ టోర్నమెంట్**

**- అండర్--17 బాలురు, బాలికల విభాగాల్లో పోటీలు**

**- ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరు**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 9 (విజన్ ఆంధ్ర): విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులను రాష్ట్రస్థాయి నుంచి ఉన్నతస్థాయి పోటీలకు ఎంపిక చేసే లక్ష్యంతో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) తెలంగాణ రాష్ట్రస్థాయి గట్కా టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌ను నిర్వహించనున్నారు. ఈ పోటీలు అక్టోబర్ 10 నుంచి 12వ తేదీ వరకు కుత్బుల్లాపూర్‌లోని అపురూప కాలనీలో ఉన్న పీవీఆర్ మోడల్ హైస్కూల్‌లో జరగనున్నాయి. అండర్–-17 బాలురు, బాలికల విభాగాల్లో నిర్వహించే ఈ టోర్నమెంట్‌లో తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాలకు చెందిన జట్లు పాల్గొననున్నాయి.

ఎమ్మెల్యే వివేకానంద ముఖ్య అతిథిగా.. టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా అక్టోబర్ 11వ తేదీ ఉదయం హాజరుకానున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు కుత్బుల్లాపూర్ వేదిక కావడంతో స్థానికంగా క్రీడాభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

ప్రతిభ చాటేందుకు క్రీడాకారులకు అవకాశం..

రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులు ఈ పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. టోర్నమెంట్‌తో పాటు ఎంపికల ప్రక్రియ కూడా నిర్వహించనుండటంతో క్రీడాకారులకు ఇది కీలక వేదికగా నిలవనుంది. నిర్ణీత సమయానికి తమ జట్లతో సహా పోటీల వేదికకు చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు.

జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి విజ్ఞప్తి..

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జి. అరుణ జ్యోతి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అన్ని జిల్లాల జట్లకు విజ్ఞప్తి చేశారు. పోటీల నిర్వహణకు సహకరించాలని, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం హాజరై టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కోరారు.

# దసరా పండుగొచ్చే.. కారోబార్లకు శుభవార్త తెచ్చేనా..!

**- ఏళ్ల సేవలకు గుర్తింపు ఎప్పుడు.?**

**- రెగ్యులరైజేషన్ పై నిర్ణయం ఎప్పుడు.?**

**- మంత్రి సీతక్క వద్ద ఫైలుపై ఆశలు..**

**- 51జీవో నుంచి మినహాయింపుపై ఎదురుచూపులు**

కుకునూరుపల్లి , అక్టోబర్ 09,విజన్ ఆంధ్ర : దసరా పండుగ సమీపిస్తుంది.. పల్లెల్లో పండుగ సందడి మొదలవుతోంది. ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని ప్రజలు ఆశిస్తున్నారు. అయితే తెలంగాణలోని పంచాయతీ కారోబార్ల కుటుంబాల్లో మాత్రం ఉద్యోగ భద్రత పై ఆశలు చిగురిస్తున్నాయి. ఏళ్ల తరబడి సేవలందిస్తున్న తమను చేసి రెగ్యులరైజ్ చేసి, జీవితాల్లో వెలుగులు నింపే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందా? ఈ దసరాకైనా తీపికబురు అందుతుందా? అన్న ఎదురుచూపులు వారిలో నెలకొన్నాయి.

పల్లె పాలనలో కీలక పాత్ర.. భవిష్యత్తుపై ఆందోళన

గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహించే కారోబార్లు స్థానిక పరిపాలనలో తమ వంతు సేవాలాందిస్తున్నారు. గ్రామస్థాయిలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ పంచాయతీ వ్యవస్థకు సహకరిస్తున్నారు. అయినప్పటికీ తమ ఉద్యోగాలకు శాశ్వత భద్రత లేదని, భవిష్యత్తుపై స్పష్టత కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న సిబ్బందికి సేవలను పరిగణలోకి తీసుకుని, వారి అర్హతలు, నియామక నిబంధనలకు అనుగుణంగా న్యాయం చేయాలని కారోబార్లు కోరుతున్నారు.

లి51జీవో నుంచి మినహాయింపు కల్పించేనా.లి

పంచాయతీ కారోబార్ల సమస్యల్లో 51 జీవో అంశం కీలకంగా మారింది. ఈ జీవో నుంచి మినహాయింపు కల్పించి, అర్హులైన కారోబార్లకు బిల్ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించడంతోపాటు పే స్కేల్ వర్తింపజేయాలని వారి సంఘం ప్రతినిధులు మంత్రి సీతక్కను కోరారు. తమ సుదీర్ఘకాలిక సేవలను గుర్తించి న్యాయం చేయాలని వారి నుండి డిమాండ్ వినిపిస్తుంది.

లిసీతక్క వద్ద ఫైలు.. శుభవార్తపై ఆశలు..లి

కారోబార్ల సమస్యపై సంబంధిత ఫైలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించినట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఫైలు ప్రస్తుతం ఏ దశలో ఉందన్న అంశంపై ఆసక్తి నెలకొంది. రెగ్యులరైజేషన్కు సంబంధించి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అని కారోబార్లు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

లిదసరా కానుకగా ఉద్యోగ భద్రత వరించేనా..లి

పండుగల వేళ కుటుంబ ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో స్థిరమైన ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనం తమకు ఎంతో అవసరమని కారోబార్లు భావిస్తున్నారు. ఏళ్లుగా గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న తమకు తగిన గుర్తింపు లభించాలని కోరుతున్నారు. దసరా పండుగ వేళ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటే వందలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురించే అవకాశం ఉంది. దసరా పండుగ వచ్చే.. కారోబార్లకు శుభవార్త తెచ్చేనా? 51 జీవో నుంచి మినహాయింపు లభిస్తుందా? రెగ్యులరైజేషన్ పై ప్రభుత్వం ముందు అడుగు వేస్తుందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పంచాయతీ కారోబార్ల నిరీక్షణ తెరదించి, వారి సమస్యకు న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని కారోబార్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## వేద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

కుకునూరుపల్లి, అక్టోబర్ 09,విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి మండల కేంద్రంలోని వేద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సంతోష్ మాట్లాడుతూ..ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి, ప్రకృతి కి మహిళల గౌరవానికి ప్రతీక అని బతుకమ్మ అంటే తల్లి దేవత ప్రాణంతో ఉంటుందని ఈ పండుగ గౌరమ్మను పూజించడం ద్వారా కుటుంబాల ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తారు అని విద్యార్థులకు పండుగ విశేషాలను వివరించటం జరిగింది. ఈ వేడుకలలో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని రంగు రంగు పూలతో బతుకమ్మను అందంగా పేర్చి, బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ పాఠశాల ఆవరణలో సందడి చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంతోష్, డైరెక్టర్ శోభా రాణి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

టేక్మాల్ అక్టోబర్ 09 (విజన్ ఆంధ్ర):తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించు కొని టేక్మాల్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి పండుగ ఉత్సాహాన్ని చాటుకు న్నారు. సంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థినులు బతుకమ్మల చుట్టూ చేరి తెలంగాణ జానపద గీతాలు ఆలపిస్తూ, ఆటపాటలతో సందడి చేశారు. పూల పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని ప్రతిబింబించేలా వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సుంకరి సాయిలు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని తెలిపారు. విద్యార్థులు తమ సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకొని భావితరాల కు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మురళీధర్, పార్థసారథి, రవికుమార్, భారతి, కిరణ్మయి, అపరంజిత, రమేష్, దుర్గేష్, సిద్ధయ్య, అన్వేష్, శివ, షాకీర్, జలీల్, రమేష్, బసవ శేఖర్, శ్రీశైలం,లావణ్య, నవనీత, ప్రసన్న, చంద్రకళ, సంధ్య, జ్యోతి, కృష్ణవేణి, వ్యాయామ ఉపాధ్యాయుడు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నంబర్ కేటాయింపుపై వివాదం.. పంచాయతీలో అన్నదమ్ముల గొడవ!

### -పంచాయతీ కార్యదర్శి తీరుపై అనుమానాలు..

కుకునూరుపల్లి, అక్టోబర్ 09,విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి మండలంలోని ఓ గ్రామ పంచాయతీలో ఇంటి నంబర్ కేటాయింపు వివాదానికి దారితీసింది. ఇద్దరు అన్నదమ్ములకు సంబంధించిన భూముల విషయంలో ఒకచోట ఉన్న పాత ఇంటి నంబర్ ను మరోచోట ఉన్న ఇంటికి బై నంబర్ గా కేటాయించడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో సదరు అన్న గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇంటి నంబర్ కేటాయింపు ఏ ప్రాతిపదికన జరిగిందో అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ఇంతకీ ఆ పంచాయతీ కార్యదర్శి ఎవరో.. ఎందుకలా చేశారో.. తెలియాలంటే కొంత వేచి చూడక తప్పదు..

# బిఆర్ఎస్ పార్టీ నూతన పట్టణ అధ్యక్షులుగా పెరుక భాగ్యరెడ్డి

**- పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం నూతన కమిటీ సభ్యులు**

**- అందరిని కలుపుకొని సమన్వయంతో పనిచేయాలి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 9 : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నియోజకవర్గ కేంద్రమైన హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో భారత రాష్ట్ర సమితి పార్టీ పట్టణ కమిటీని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీని పట్టణ స్థాయిలో మరింత బలోపేతం చేయడం,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం లక్ష్యంగా నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ తెలిపారు. నూతన కమిటీలో పట్టణ అధ్యక్షులుగా పెరుక భాగ్యరెడ్డి,జనరల్ సెక్రెటరీగా చిత్తారి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా ఇంద్రాల సారయ్య, కమిటీ సభ్యులుగా భూక్యా లక్ష్మణ్ నాయక్,దకూరి భూపతిరెడ్డి,కూతటి విజయభాస్కర్,భోజ్జ హరీష్ లను నియమించారు.



అనంతరం నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, బీఆర్ఎస్ పార్టీ ఆశయాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని సమన్వయంతో పనిచేస్తూ, హుస్నాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# కెసిఆర్ కోసం ఎదురుచూస్తున్న గజ్వేల్ ప్రజలు

## – టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొట్టాల యాదగిరి

గజ్వేల్, 09 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ ప్రజలు కేసిఆర్ కు నమ్మి ఓటేసిన పాపానికి తగిన మూల్యం చెల్లించుకుంటుండగా, ఇక్కడి ప్రజల ఆశీస్సులతో కేబినెట్ ర్యాంకు హోదాను పొంది ఫాంహౌజ్ కు పరిమితం కావడం దురదృష్టకరమని టిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి కొట్టాల యాదగిరి ముదిరాజ్ ఎద్దేవా చేశారు. శుక్రవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్ నిర్లక్ష్యంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు నిలిచి పోతుండగా, రూ కోట్లు వెచ్చించి నిర్మించిన రింగురోడ్డు నిరుపయోగంగా మారిందని విమర్శించారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా కెసిఆర్ ఇప్పటి వరకు రూ 2 కోట్ల వరకు వివిధ రూపేనా ప్రభుత్వ సొమ్ము, సదుపాయాలు పొందగా, ఆయన కోసం నిర్మించిన క్యాంప్ కార్యాలయం పార్టీ నేతల జల్సాలకు అడ్డాగా మారిందని ఆరోపించారు. కెసిఆర్ వస్తాడని, తమ సమస్యలు తీరుస్తాడని ఎదురు చూస్తున్న గజ్వేల్ ప్రజల కండ్లు కాయలు కాస్తుండగా, ఇక్కడి పేద బడుగు బలహీన వర్గాలు అనాథలుగా, దిక్కులేని వారిగా మారినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కెసిఆర్ అడిగితేనే సీఎం రేవంత్ రెడ్డి నిధులు ఇస్తానంటుండగా, మరి మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్వాసితుల పరిస్థితి ఏమిటని నిలదీశారు. సర్వం కోల్పోయి ఇక్కడికి వచ్చిన వారి పట్ల గత బిఆర్ఎస్ ప్రభుత్వం



దుర్మార్గంగా వ్యవహరించగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యల ఊసే ఎత్తడం లేదని స్పష్టం చేశారు. ఇక్కడి ప్రభుత్వ భవనాలు అలంకార ప్రాయంగా మారగా, ఆసుపత్రుల్లో పేరుకుపోయిన సమస్యలు ప్రజలను వెక్కిరిస్తుండగా, మహతి ఆడిటోరియంను అద్దెకు ఇస్తుండడం సిగ్గుచేటని అన్నారు. అభివృద్ధి పేరిట ప్రభుత్వ నిధులను పక్కదారి కొందరు నేతలు పక్కదారి పట్టించగా, నియోజకవర్గంలో విద్యుత్, తాగునీరు, వైద్యం, రోడ్లు తదితర సమస్యలు ప్రజలను వెక్కిరిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్ బయటకు వచ్చే విధంగా ప్రజలను సమాయత్తం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో తాము భాగస్వాములు అవుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎడ్ల నర్సింలు, లింగని రాజు, కూరాకుల శ్రీకాంత్, నరేందర్ రెడ్డి, స్వామి, కనక సేన, కుమార్, కరుణాకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కపాస్ క్రాంతి పథకంలో సబ్సిడీపై పురుగు మందుల పంపిణీ

బెల్లంపల్లి అక్టోబర్ 9 విజన్ ఆంధ్ర : కపాస్ క్రాంతి పథకంలో భాగంగా. బెల్లంపల్లి మండలం గురజాల రైతు వేదికలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై పురుగు మందులు, పెరుగుదల నిరోధక మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..

అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేపట్టిన రైతులకు పెరుగుదల నిరోధక మందు చమత్కార్, కాయ తొలుచు పురుగుల నివారణ మందు క్లోరాంట్రానిలిప్రోల్‌ను రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్‌కుమార్ సూచించారు.

చంద్రవెల్లి సహకార సంఘం ఛైర్మన్ చింతం స్వామి మాట్లాడుతూ..



రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవో చి. తిరుపతి, రైతులు పాల్గొన్నారు.



## రబింద్ర ప్లే స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ముధోల్ : అక్టోబర్ 09 : విజన్ ఆంధ్ర : ముధోల్‌లోని రబింద్ర ప్లే స్కూల్‌లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు. చిన్నారులు బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ తమ సాంస్కృతిక ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్లే స్కూల్ ఇన్‌చార్జి హేమలత మాట్లాడుతూ, చిన్నతనం నుంచే విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లే స్కూల్ ఇన్‌చార్జి హేమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ల నియామక దరఖాస్తుల పరిశీలన చేపట్టిన సీడీపీవో రాజశ్రీ



ముధోల్ : అక్టోబర్ 9 : విజన్ ఆంధ్ర : ముధోల్ :మండలం లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టుల భర్తీకి సమర్పించిన దరఖాస్తులను సీడీపీవో రాజశ్రీ, సిబ్బంది శుక్రవారం పరిశీలించారు. నగర్ తండా, పుష్పూర్, సత్గాం, మన్మథ గ్రామాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల విద్యార్హతలు, నివాస, కుల ధ్రువపత్రాలతో పాటు ఇతర వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నియామక ప్రక్రియలో భాగంగా అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న అభ్యర్థులను గుర్తించి, తదుపరి ప్రక్రియను పూర్తి చేస్తామని సీడీపీవో రాజశ్రీ తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పరిశీలన సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో యు డీ సి విజయ్ కుమార్ సూపర్వైజర్లు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయానికి నాణ్యమైన కరెంటు అందించాలి..

### - బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన

కుకునూరుపల్లి, అక్టోబర్ 09,విజన్ ఆంధ్ర : వ్యవసాయానికి నాణ్యమైన కరెంటు అందించాలని మండల బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందించి, అనంతరం మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై బైఠాయించిన బిజెపి నాయకులను ఎస్సై బాలకృష్ణ కుకునూరుపల్లి పోలీసు స్టేషన్ కు తరలించి, ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీ జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరణ

➡భావితరాలకు గాంధీజీ జీవిత విశేషాలను అందించడమే లక్ష్యం

➡ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ.. పాల్గొన్న ప్రముఖులు



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 9 (విజన్ ఆంధ్ర): జాతిపిత మహాత్మా గాంధీ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ బంజారాహిల్స్, సనత్‌నగర్ శాఖల ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌లోని పాండురంగ నగర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జీవిత చరిత్ర పుస్తకాన్ని ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 320ఏ జిల్లా గవర్నర్ లయన్ సురేష్ జిగానని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరికీ తెలిసేలా, అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. గాంధీజీ జీవితం, ఆయన ఆశయాలు, విలువలు నేటి తరానికి తెలియజేయడంలో ఇలాంటి పుస్తకాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో 320డీ పర్యావరణవేత్త లయన్ కోటిరెడ్డి, వీడీజీ టు పీఆర్‌కే నాగరాజు, రీజియన్ చైర్‌పర్సన్ రాఘవేందర్, జోన్ చైర్‌పర్సన్ కృష్ణ, లయన్ టీ.వీ. సుబ్బారావు, ఎల్వీవీఎస్ నాయుడు, లయన్ పద్మ మోహన్ రెడ్డి, కార్యదర్శి కె. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ, దసరా సంబరాలు



బైంసా : అక్టోబర్ 9 : విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని నారాయణ పాఠశాలలో బతుకమ్మ, దసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో రంగురంగుల పూలతో బతుకమ్మను అందంగా అలంకరించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పాఠశాల సిబ్బంది సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ చుట్టూ చేరి పండుగ సందడిని నెలకొల్పారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రంగవల్లులు, పూల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జోన్ ఏజీఎం ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపల్ ప్రభు, హైస్కూల్ కోఆర్డినేటర్ నరేష్, ఏవో గజారాం, అకడమిక్ డీన్ గంగాధర్, వైస్ ప్రిన్సిపాళ్లు హరిత, నవనీత పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయడంలో ఇటువంటి వేడుకలు కీలకమని వారు పేర్కొన్నారు. విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవభావాన్ని పెంపొందించడంతో పాటు పండుగల ప్రాముఖ్యతను తెలియజేయడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని ఏజీఎం ప్రసాద్ తెలిపారు. సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య జరిగిన బతుకమ్మ, దసరా వేడుకలతో నారాయణ పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

# అప్రకటిత విద్యుత్ కోతలపై కర్షకుల కన్నెర్ర...

**చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆవేదన...!!**

**నార్సింగ్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా....!!!**

**మెదక్- బోడమట్ పల్లి రహదారిపై ధర్నా,రాస్తారోకో..!!!?**



పాపన్నపేట,అక్టోబర్09 విజన్ ఆంధ్ర: రైతాంగానికి అప్రకటిత విద్యుత్ కోతలను నిరసిస్తూ శుక్రవారం రోజు మెదక్ జిల్లా,పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగి సబ్ స్టేషన్ వద్ద రైతులు అధికారులపై కన్నెర్ర చేశారు.మెదక్- బోడమట్ పల్లి రహదారిపై బీజేపీ మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో రైతులు దాదా రెండు గంటల పాటు ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు.రైతులకు కరెంటు సమయాను కూలంగా ఇవ్వలేకపోవడం మూలంగా చేతికొచ్చిన పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని, ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులకు 24గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు.విద్యుత్ ఏడిఈ వెంకటేశ్వర్లు,ఏఈ నర్సింలు వచ్చి రైతులకు సమాధానం చెప్పాలని ఎర్రటి ఎండలో రోడ్డుపై భీష్మించుకుని బైఠాయించారు.ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్,మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రెటరీ రంజిత్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్స్ లక్ష్మణ్,భరత్ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్,రాష్ట్ర బీసీకార్యవర్గ సభ్యుడు గడ్డం కాశీనాథ్,జిల్లా నాయకులు దిశా మెంబర్ ఏంఎల్ఎన్ రెడ్డి, జిల్లా నాయకులు బిక్షపతి,జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ శ్యామ్,ఆకుల ప్రభాకర్, చిన్నశంకరంపేట మండల అధ్యక్షుడు రాజు, హవేలీ ఘన్ పూర్ మండల అధ్యక్షుడు శ్రీను, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు సూరిబాబు,చంద్రన్న జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బీకొండ రాములు,పాపన్నపేట మండల కన్వీనర్ నార్సింగ్ ఉప సర్పంచ్ శ్రీరామ్ నరేష్,ఆకుల సుధాకర్ పాపన్నపేట జనరల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్, వెంకట్,బుల్లెట్ మండల కార్యవర్గ సభ్యులు సాయిబాబా,మల్లేశం, కొంపల్లి లక్ష్మణ్,గోపాల్ పాపన్నపేట మండలం కిసాన్ మోర్చా అధ్యక్షులు సిద్ధిరాములు,పాపన్నపేట పట్టణ అధ్యక్షులు సుంకరికిష్టయ్య,మండల నాయకులు బైండ్ల దుర్గయ్య,శంకర్ గౌడ్ కుమార్,చంద్రశేఖర్ యువమోర్చా నాయకులు రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో దాదాపు 150 మంది రైతులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏడిఈ,ఏ ఈ లకు అందజేశారు.



## భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాజ్‌కుమార్

భీమదేవరపల్లి: అక్టోబర్ 9 (విజన్ ఆంధ్ర) భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ (రిజి. నం. 629/2022) నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడు మాడుగుల సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా మాడుగుల రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా మాడుగుల రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా గౌడ చంద్రబాబు, కోశాధికారిగా వుడుత శ్రీనాథ్, కార్యదర్శిగా కనకం వెంకటేష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మేకల శ్యామ్, మాట్ల హరికుమార్, వెంకటేష్‌లతో పాటు సభ్యులుగా కడారి బాబు, రజినీకాంత్, అఖిల్, సంజీవ్, ఉదయ్, గోపికృష్ణ వ్యవహరించనున్నారు. నూతన కార్యవర్గం పాత్రికేయుల సంక్షేమానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో ఆకాంక్షించారు.

## ఏకేవీఆర్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహణ

### విద్యార్థినుల ఆటపాటలతో కళాశాలలో పండుగ సందడి

ముల్కనూర్, అక్టోబర్ 9 (విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని ఏకేవీఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను, ప్రకృతికి మానవ జీవితానికి ఉన్న అనుబంధాన్ని వివరించారు. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, మన పండుగల ప్రాముఖ్యతను భావితరాలకు తెలియజేయడమే ఇటువంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్ తెలిపారు. విద్యార్థినుల ఆటపాటలతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. సంప్రదాయాలను కాపాడుతూ, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యానికి తెలంగాణ అల్పాహార కార్యక్రమం

## బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా ప్రారంభం

బెల్లంపల్లి అక్టోబర్ 9 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, వారి ఆరోగ్యం, విద్యాభివృద్ధికి తోడ్పడటమే తెలంగాణ అల్పాహార కార్యక్రమం లక్ష్యమని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.

బెల్లంపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించనున్నారు. ఉదయం పూట ఆకలితో ఇబ్బందులు పడకుండా విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుని, చదువుపై ఏకాగ్రత పెంచుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి



నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రయ్య, ఎంఈఓ, మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి , మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రత్నం సుకుమారి, స్థానిక కౌన్సిలర్ జంగం కల్పన, నాయకులు దావరమేష్, పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జామా మసీదు కమిటీ ఆధ్వర్యంలో గౌసేపాక్ గ్యార్మి షరీఫ్

## గ్యార్మి జెండా పండుగలో అన్నదాన కార్యక్రమం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 9 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని జామా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గౌసేపాక్ రహమతుల్లా లే అబ్దుల్ ఖాదిర్ జీలాని (గౌసుల్-ఆజమ్-దస్తగీర్, బడే పీర్, గౌసుస్-సఖ్లైన్ గారి గ్యార్మి షరీఫ్ జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గౌసేపాక్ తన తల్లి గర్భంలో ఉండగానే ముస్లిం పవిత్ర ఖురాన్ షరీఫ్ ను కంఠస్తం చేసిన మహనీయులు మరియు సూఫీ మార్గాన్ని ప్రపంచ దేశాలకు విస్తరింపజేసిన మహనీయులు మరియు పేదలతో, వితంతు మహిళలతో, ప్రేమ భావంతో మెలగాలని ఆడపిల్లలకు మంచి విద్యను అందించాలన్నారు. ప్రతి సంవత్సరం వారి పేరుమీద గ్యారిమి షరీఫ్ (జెండా పండుగ ) నిర్వహణలో భాగంగా జామా మజీద్ హుస్నాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫాతేహా నిర్వహించి 600 మందికి అన్నదానం,( దావత్) నిర్వహించారు మరియు గౌసేపాక్ జెండాను భక్తిశ్రద్ధలతో జామా మసీదు నుండి ఆలంగీర్ మజీద్ వరకు తీసుకుని వెళ్లి గౌసేపాక్ జెండా గద్దె వద్ద జెండాను ప్రతిష్ఠించారు ఈ కార్యక్రమంలో జామా మస్జిద్ కమిటీ అధ్యక్షులు, యండి. భాషుమియా, ప్రధాన కార్యదర్శి, ఎండి హసన్, యుండి.ఆయూబ్, ఎండి ఫసియుద్దీన్, ఎం.డి దస్తగిరి, ఎండి అఫ్జల్,సయ్యద్ పాష, యండి.షబ్బీర్,



ఎండి అక్బర్, ఎమ్మెస్ అలీ, ఎం డి ఖాసీం సాబ్,యండి అప్సర్, ఎండి అఫ్జల్ పాషా ,ఎండి సర్దార్ ,కే అతిక్, ఎండి తాజ్ పాషా, ఎండి ముంతాజ్, ఎండి రఫీ, ఎండి ఆరిఫ్, ఎండి అఫ్జల్ పాష, రూహెల్ ఆమిన్, మొహమ్మద్ యూనస్, ఎండి షబ్బీర్ ,యండి అంజాద్ పాష,యండి సాజిద్, అజీజ్, ఎండి ఫయాజ్ , సయ్యద్ ఇంతియాజ్, ఎండి అష్రఫ్, ఎండి అల్తాఫ్, సుజ్జు అబ్దుల్లా , సోహెల్, ఎండి మాహేర్, మరియు ముస్లిం సోదరులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాబ్ మేళాల పేరుతో ఎమ్మెల్సీ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నమా?

భూపాలపల్లి అక్టోబర్ 09 (విజన్ ఆంధ్ర ) జాబ్ మేళాల పేరుతో చిన్నచిన్న ప్రైవేటు ఉద్యోగ అవకాశాలను ప్రచారం చేస్తూ, విద్యావంతులైన ఎమ్మెల్సీ ఓటర్లను ప్రభావితం చేయాలని చూస్తున్నారా? అని బీసీ , ఎస్సి , ఎస్టీ --జేఏసీ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ ప్రశ్నించారు.

ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఎన్నో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై స్పష్టత ఇవ్వకుండా జాబ్ మేళాల పేరుతో ప్రచారం చేసుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యతేనని, అయితే కొన్ని ప్రైవేటు ఉద్యోగ అవకాశాలను చూపించి నిరుద్యోగ సమస్య పరిష్కారమైనట్లు ప్రచారం చేసుకోవడం సరైన విధానం కాదని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి హామీ ఏమైంది?

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు ప్రతి నెలా రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన హామీని ప్రభుత్వం గుర్తుచేసుకోవాలని రాదండి దేవేందర్ డిమాండ్ చేశారు. నిరుద్యోగ

## నిరుద్యోగ భృతి హామీ ఏమైంది? కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన రాదండి దేవేందర్

యువతకు ఇచ్చిన హామీ అమలు విషయంలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని కోరారు.నిరుద్యోగ యువత కేవలం ఎన్నికల సమయంలో గుర్తుకొచ్చే ఓటర్లు కాదని, వారి భవిష్యత్తు, కుటుంబాల ఆర్థిక పరిస్థితి, ఉపాధి భద్రత ప్రభుత్వానికి ముఖ్యమైన అంశాలు కావాలని అన్నారు. జాబ్ మేళాల నిర్వహణలో ఎన్ని ఉద్యోగాలు చూపించారు? వాటిలో ఎన్ని నిజమైన ఉద్యోగాలు? ఎంతమందికి నియామకాలు కల్పించారు? ఉద్యోగాలకు సంబంధించిన వేతనాలు, పని పరిస్థితులు ఏమిటి? అనే వివరాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుల ఓట్లే లక్ష్యమా? విద్యావంతులైన ఓటర్లు ప్రచారానికి ఆకర్షితులు కాకుండా, ప్రభుత్వ పనితీరును ప్రశ్నించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యోగాల పేరుతో చేసే ప్రచారానికి, నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధానాలకు మధ్య తేడాను గుర్తించాలని సూచించారు.ప్రభుత్వం




నిరుద్యోగ భృతి హామీపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన చర్యలు, వాటి ఫలితాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని రాదండి దేవేందర్ డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువతకు ప్రచార హామీలు కాదు.. ఉపాధి కావాలి. ఆకర్షణీయమైన ప్రకటనలు కాదు.. అమలు చేసిన హామీలకు లెక్కలు చెప్పాలి. విద్యావంతుల ఓట్లు కావాలంటే ముందుగా వారి సమస్యలకు సమాధానం చెప్పాలి" అని ఆయన పేర్కొన్నారు.

# ప్రారంభానికి ముందే కూలిన ఉపాధి హామీ భవన గోడలు

**నిర్మాణ నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.**



బైంసా : అక్టోబర్ 9 : విజన్ ఆంధ్ర. నిర్మల్ జిల్లా: బైంసా మండలం ఇలేగాం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న గ్రామ సంఘం (వీవో) భవనం ప్రారంభానికి ముందే రెండు వైపుల గోడలు కూలిపోయాయి. భవనం పూర్తికాకముందే గోడలు కూలడంతో నిర్మాణ పనుల నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి, నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాల ప్రకారం పనులు జరిగాయా లేదా అనే విషయంపై విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఆదర్శలో అలరించిన దసరా, బతుకమ్మ సంబరాలు

## ఆకట్టుకున్న ఆదికావ్యం రామాయణ ప్రదర్శన

కాటారం డివిజన్ ప్రతినిధి, అక్టోబర్ 9 (విజన్ ఆంధ్ర): మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ, దసరా సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పెద్ద ఎత్తున విద్యార్థులు, విద్యార్థుల తల్లులు, స్థానిక మహిళలు తీరొక్క రంగు పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేయడంతో పండుగ వాతావరణం ముందుగానే నెలకొంది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఆదికావ్యమైన రామాయణ ఇతిహాసంలోని విశేష దృశ్యాలను అద్భుతంగా ప్రదర్శించి వీక్షకులను అలరించారు. అనంతరం రావణాసురుడి దహనం, బాణసంచా ప్రదర్శన మరింత హోరుగా సాగింది. విద్యార్థుల వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ "బతుకమ్మ..



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల ప్రతీక అని, ఇలాంటి వేడుకలు పిల్లలకు పండగల గొప్పతనాన్ని తెలియజేస్తయన్నారు. మన సంస్కృతిని భావితరాలకు చేరవేయడంలో ఈ కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

బెల్లంపల్లి అక్టోబర్ 9 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పారు. అనంతరం బతుకమ్మలను స్థానిక పోచమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ విద్యార్థులు, అధ్యాపకులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ ఎం.ఏ. రేష్మ, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

## ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

రాష్ట్రంలోని ఆడ బిడ్డలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులపాటు ఆడబిడ్డలందరూ ఆటపాటలతో అత్యంత వైభవంగా ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించడం తెలంగాణ ప్రత్యేకత.

తెలంగాణ ప్రజల సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ఐక్యతకు బతుకమ్మ పండుగ నిలువెత్తు నిదర్శనమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ప్రజల సాంస్కృతిక వైభవాన్ని, మహిళల ఐక్యతను చాటిచెప్పే ఈ పండుగలో ఎన్నో సామాజిక అంశాలు ఇమిడి ఉన్నాయన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు.

ప్రకృతిని ఆరాధించే తెలంగాణ సంస్కృతికి అనుగుణంగా పర్యావరణ పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. బతుకమ్మ సంబురాలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం..

భూపాలపల్లి అక్టోబర్ 09 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి సుభాష్ కాలనీ రోడ్డు వెడల్పు 200 ఫీట్ల మార్పులు అలాగే అంబేద్కర్ సెంటర్ నుండి కాలనీ నుండి కృష్ణ కాలనీ వరకు గల కటింగ్ షాపుల యజమానులకు ఒక గంట సమయం ఇవ్వని మున్సిపాలిటీ కమిషనర్ అంబేద్కర్ సెంటర్లోని ఓ బహుళ అంతస్తు యజమానికి రెండు రోజుల గడువు మార్కింగ్ చేసి హోల్ పెట్టి మరి సమయం ఎందుకు ఇచ్చాడు అనే తీరుపై ఈరోజు అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ కి నల్ల బ్యాడ్జీలు కళ్లకు గంతలు కట్టుకొని మెమోరాండం ఇచ్చారు జిల్లా కలెక్టర్ ఇకనైనా స్పందించి 200 ఫీట్ల గత ప్రభుత్వ జీవో అలాగే మున్సిపాలిటీ తీర్మానం గెజిట్ ప్రకారం మార్కింగ్ చేయించాలని 200 ఫీట్లలో ఒక గజం కూడా తగ్గకుండా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర అడ్మినిస్ట్రేషన్ చైర్మన్ ఎస్.పి.కే. సాగర్. డిమాండ్ చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ అంబేద్కర్ కూడలిలో ఇప్పటికే చాలా మంది వాహన ప్రమాదాల వల్ల రోడ్డు ఇరుకుగా ఉండడం వల్ల కనీసం బస్సు తిరిగిపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయారని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రోడ్డు వెడల్పు విస్తీర్ణంలో భూపాలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ పక్షపాతం చూపిస్తున్నారని భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుండి కృష్ణ కాలనీ రోడ్డుకు ఉన్న కటింగ్ షాపులను ఒక గంట సమయం ఇవ్వకుండా నిర్దాక్షణంగా కూల్చివేసిన మున్సిపాలిటీ కమిషనర్ మరి ఈ అంబేద్కర్ సెంటర్లో ఉండబడిన ఒక బహుళ అంతస్తుకు నోటీసులు ఇచ్చి మార్కింగ్ చేసి హోల్ చేసికూడా ఎందుకు కూల్చలేక పోయారని వారు ప్రశ్నించారు కూల్చ పోవడానికి గల కారణాలు అలాగే హలో మతలాబు ఏమిటి నోటీసులు ఇచ్చి ప్రజాప్రతినిధులను అలాగే స్థానిక శాసనసభ్యులతో రాయబారాలు మాట్లడాలన మీ ఉద్దేశం అని వారు మున్సిపాలిటీ కమిషనర్ను ప్రశ్నించారు అలాగే ఒక భవన బహుళ అంతస్తు యజమాని నేను

- నల్ల బ్యాడ్జీలతో నిరసన..
- కళ్లకు నల్ల గంతలు కట్టుకొని ఎస్.పి.కే. సాగర్ ప్రకటన? రోడ్డు వెడల్పు, భవనాల మార్కింగ్‌పై స్పష్టత ఏది? ఎన్ఎస్ఆర్ హోటల్ సమావేశం ఉద్దేశాన్ని ప్రజలకు వివరించాలి? ఎమ్మెల్యేకు బహిరంగ సవాల్ తడి బట్టలతో హనుమాన్ గుడికి రావాలి? జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వాస్తవాలను వెలికితీయాలి.పేదలు, చిన్న వ్యాపారులకు న్యాయం జరగ



ఎన్ఎస్ఆర్ హోటల్లో స్థానిక శాసనసభ్యులను నా భవన కూల్చివేతలో భాగంగానే కలిశానని వేరే ఏ ఉద్దేశం లేదని ఎటువంటి ముడుపులు వారికి అందజేయలేదని ప్రెస్ మీడియా ద్వారా వెల్లడించారనీ తెలిసిందని వారన్నారు మరి వారిని ఈ పత్రిక ద్వారా ఎస్పీకే సాగర్ ప్రశ్నించారు ప్రజా భవన సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకుపోవాలి గాని పాలకుల దృష్టికి తీసుకుపోవడం ఏంటి అని వారు నేషనల్ హైవేలపై లక్షల మంది పట్టా భూములు మరియు సొంత ఇంటి నిర్మాణాల తో సహా ఇల్లు కోల్పోయిన కూడా నేటి వరకు ఎవరు శాసనసభ్యులను గాని మంత్రులను గాని కలిసినట్లు చరిత్రలో లేదని వారు వారికి తెలియజేశారు మీరు సంపూర్ణంగా భూపాలపల్లి నియోజకవర్గానికి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్నట్లయితే స్థానిక ఎమ్మెల్యే ని కలవాల్సిన అవసరం ఏముంది అని అలాగే ఆ కలవాల్సింది ఆ హోటల్లోనే కలవాల్సిన పరిస్థితులు ఎందుకు వచ్చాయని ఆ భవన యజమానిని ప్రశ్నించారు అలాగే స్థానిక శాసనసభ్యులు నిబద్ధతగా చిత్తశుద్ధితో వారికి ఎటువంటి ముడుపులు ముట్టనిది వాస్తవమైతే భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వారు నమ్మబడిన వారికి ఇష్టమైనటువంటి హనుమాన్ గుడిలో తడి బట్టలతో రావాలని వారు స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారికి సవాల్ విసిరారు.వారు నా సవాల్ నీ.స్వీకరించకపోతే ముడుపులు ముట్టింది వాస్తవమే అని ప్రజలు భావిస్తారని కాబట్టి నిబద్ధతగా స్పందించాల్సిన అవసరం స్థానిక శాసనసభ్యుల పైన ఉందని వారు తెలియజేశారు అలాగే మున్సిపాలిటీ కార్యాలయం పూర్తిగా రాజకీయాలకు లోబడి నడుస్తుందని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించాల్సిన అవసరం ఉందని వారి జిల్లా కలెక్టర్ డిమాండ్ చేశారు అసలు ఈ రోడ్డు విషయంలో ఏం జరుగుతాఉంది గెజిట్ లేకుండా రోడ్డు పనులు ఎలా చేస్తారు రోడ్డు వెడల్పు సహకరించిన చిరు వ్యాపారుల పరిస్థితి ఏంటి వాళ్లకి జీవనోదారం ఎవరు కల్పిస్తారు వారిని ఎవరు గుర్తిస్తారు జిల్లా కలెక్టర్ హామీ ఇవ్వాలని అది రాతపూర్వకంగా ఇవ్వాలని అలాగే రోడ్డు వైండింగ్ విషయంలో ఏ కాంట్రాక్టర్ ఎంపిక చేసారో ఇప్పటికీ ప్రజలకు మున్సిపాలిటీ కమిషనర్ తెలియజేయలేదు అన్నారు మరి ఈ జెసిబి లు ట్రాక్టర్లకు సంబంధించిన డీజిల్ పెట్రోల్ వినియోగంలో ఔకతోకలు జరుగుతున్నట్లు దీనిపైన కూడా సమగ్ర విచారణ చేపట్టాలని తక్షణమే గెజిట్ ప్రకారం హద్దులను ఏర్పాటు చేసి రోడ్డు వైన్డింగ్ చేయాలని మేము నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి పూర్తి సహకారం మా వంతుగా ఉంటుందని కానీ 200 ఫీట్లకు ఒక గజం తగ్గినా కూడా ఊరుకునే ప్రసక్తే లేదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆవాల హతీష్, గంధం రాకేష్,రామినోజ్ రాజేందర్, ధారంగుల జస్వంత్, నూనె నరేష్, రియాజ్, ఎస్ కుమార్, పత్రికా మీడియా సోదరులు ఇతరులు పాల్గొన్నారు.



## సాంగ్వి పాఠశాలలో వైభవంగా బతుకమ్మ వేడుకలు

**- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి**

గాదిగూడ, సెప్టెంబర్ 09(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని సాంగ్వి ఎంపీపీఎస్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ మాడవి సరస్వతి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగగా దీనికి ప్రత్యేక గుర్తింపు ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని భావితరాలకు అందించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమ్రం బాజీరావు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. అనంతరం విద్యార్థినులు, ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

ముధోల్ : అక్టోబర్ 9 : విజన్ ఆంధ్ర : ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముధోల్ నియోజకవర్గ సీడీపీఓ శ్రీమతి రాజశ్రీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసి, వారికి తగిన మార్గదర్శనం చేశారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని విద్యార్థినులతో కలిసి ఉత్సాహంగా కోలాటం ఆడారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సిడిపిఓ రాజశ్రీని శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపింది.

## బోడుప్పల్‌లో వైభవంగా శ్రీ మాతా నిమిషాంబ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

అక్టోబర్ 11 నుంచి అక్టోబర్ 20 వరకు వేడుకలు..

తొలిసారిగా మాలధారణ దీక్ష ప్రారంభం...

బోడుప్పల్,అక్టోబర్ 09(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : శ్రీ సోమవంశ క్షత్రియ నకాష్ కులస్తుల కులదేవత శ్రీ మాతా నిమిషాంబ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు బోడుప్పల్‌లో అక్టోబర్ 11 నుంచి 20 వరకు వైభవంగా నిర్వహించనున్నారు. శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానం,హంపీ పీఠం ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలకు ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆలయ చైర్మన్ కామరౌతు వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కె.అశోక్‌కుమార్ తెలిపారు. ఈ ఏడాది నుంచి తొలిసారిగా శ్రీ మాతా నిమిషాంబ దేవి మాలధారణ దీక్షను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. తొలిరోజు మాలధారణ చేసుకున్న భక్తులు అక్టోబర్ 20న విజయదశమి సందర్భంగా దీక్ష విరమించవచ్చని పేర్కొన్నారు. ప్రతిరోజూ అమ్మవారికి విశేష అలంకరణలు,సామూహిక చండీ హోమం నిర్వహించనున్నారు. సరస్వతీ దేవి అలంకరణ రోజున విద్యార్థులతో సామూహిక సరస్వతీ హోమం, అన్నపూర్ణ దేవి అలంకరణ రోజున సామూహిక అన్నప్రసాద వితరణ చేపట్టనున్నారు.

భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు

నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీరు, ప్రసాదం ఉచితంగా అందించడంతోపాటు ప్రదక్షిణలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఆలయం వద్ద పార్కింగ్ సౌకర్యం పరిమితంగా ఉన్నందున భక్తులు ప్రజా రవాణాను వినియోగించాలని నిర్వాహకులు సూచించారు. మెట్రో రైలులో ఉప్పల్ వరకు చేరుకుని అక్కడి నుంచి ఇతర రవాణా మార్గాల్లో ఆలయానికి రావచ్చన్నారు. ప్రతిరోజూ ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఆలయ దర్శనంతోపాటు 16 వెయిల 108 ప్రదక్షిణలు చేసేందుకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. భక్తులందరూ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని చైర్మన్ కామరౌతు వినోద్‌కుమార్,ప్రధాన కార్యదర్శి కె.అశోక్‌కుమార్ కోరారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం.. ఎమ్మెల్యే వినోద్..

బెల్లంపల్లి అక్టోబర్ 9 విజన్ ఆంధ్ర : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, స్మార్ట్ రేషన్ కార్డులు, కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 42 మంది లబ్ధిదారులకు రూ.42 లక్షల విలువైన చెక్కులు, 23,975 స్మార్ట్ రేషన్ కార్డులు, మహిళా శక్తి పథకం కింద 178 కుట్టు మిషన్లను అందజేశారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం,



## విద్యార్థుల భవిష్యత్తుకు రాయి సెంటర్, పటేల్ వ్యవస్థలు బాధ్యత తీసుకోవాలి

**- ఐటీడీఏ పీవో మంద మకరందు ఐఏఎస్**



ఉట్నూర్, అక్టోబర్ 09 (విజన్ ఆంధ్ర): ఆదివాసీ విద్యార్థుల విద్యాభివృద్ధికి రాయి సెంటర్, పటేల్ వ్యవస్థల నాయకులు బాధ్యత తీసుకోవాలని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్ ఐఏఎస్ సూచించారు. ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలోని పీఎంఆర్సీలో నిర్వహించిన సమావేశంలో గోండ్వానా పంచాయతీ రాయి సెంటర్ సర్మేడీలు, గ్రామ పటేళ్లు, కుల సంఘాల నాయకులు, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, ఆదివాసీ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. దసరా సెలవులు ముగిసిన వెంటనే ఆదివాసీ విద్యార్థులు ఆశ్రమ, గురుకుల పాఠశాలలకు సకాలంలో చేరేలా చూడాలని పీవో సూచించారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, కుల సంఘాల నాయకులు సమన్వయంతో విద్యార్థుల చదువును పర్యవేక్షిస్తూ వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆదివాసీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలి!

**- పాత బకాయిలు వెంటనే చెల్లించాలి.. కొత్త రుణాల మంజూరుకు సహకరించాలి**

**- బ్యాంకు రుణాలు, బీమా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ ఎం. రవి కుమార్ సూచన**

నార్నూర్,అక్టోబర్ 09(విజన్ ఆంధ్ర ): రైతులు తమ పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పాత రుణ బకాయిలను వెంటనే చెల్లించి బ్యాంకుకు సహకరించాలని ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ ఎం. రవి కుమార్ సూచించారు. రుణాల చెల్లింపులో క్రమశిక్షణ పాటిస్తే అర్హులైన రైతులకు తదుపరి రుణాల మంజూరుకు మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు. బ్యాంకు అందిస్తున్న రుణాలు, బీమా తదితర ఆర్థిక సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతులు రుణాలను రెన్యువల్ చేసుకోవాలి

వ్యవసాయ అవసరాల కోసం బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందిన రైతులు నిర్ణీత గడువులోగా రుణాలను రెన్యువల్ చేసుకోవడం ఎంతో ముఖ్యమని బ్యాంకు మేనేజర్ తెలిపారు. పంట సాగు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ఇతర వ్యవసాయ ఖర్చులకు రుణాలు ఉపయోగపడతాయని చెప్పారు. రుణాల రెన్యువల్‌కు అవసరమైన పత్రాలను సమర్పించి బ్యాంకు అధికారులను సంప్రదించాలని సూచించారు. గడువు ముగిసిన రుణాలను నిర్లక్ష్యం చేయకుండా, నిబంధనల ప్రకారం రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు.

పాత బకాయిల వసూళ్లపై దృష్టి

బ్యాంకులో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మొండి బకాయిలను రుణగ్రహీతలు వెంటనే చెల్లించాలని ఎం. రవి కుమార్ సూచించారు. తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించడం వల్ల బ్యాంకింగ్



వ్యవస్థపై విశ్వాసం పెరగడంతోపాటు, ఇతర అర్హులైన రైతులకు రుణ సదుపాయాలు అందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా రుణాల చెల్లింపులో సమస్యలు ఎదుర్కొంటున్న ఖాతాదారులు బ్యాంకు అధికారులను సంప్రదించి, తమ రుణ ఖాతాల వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

కొత్త రుణాల మంజూరుకు అవకాశం

రైతులు పాత బకాయిల చెల్లింపులు, రుణాల రెన్యువల్ విషయంలో తగిన శ్రద్ధ చూపాలని మేనేజర్ కోరారు. బ్యాంకు నిబంధనలు, అర్హతలు, రుణ ఖాతా స్థితిగతుల ఆధారంగా కొత్త రుణాల మంజూరుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు తమ ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాలు పొందిన ఖాతాదారులు వాటిని నిర్దేశిత అవసరాలకు వినియోగిస్తూ, తిరిగి చెల్లింపుల విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

బీమాతో ఆర్థిక భరోసా

బ్యాంకు ఖాతాదారులకు అందుబాటులో ఉన్న బీమా పథకాలపై కూడా అవగాహన పెంచుకోవాలని ఎం. రవి కుమార్ సూచించారు. అర్హత, పథకం నిబంధనలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న జీవిత బీమా, ప్రమాద బీమా తదితర సౌకర్యాల వివరాలను బ్యాంకు సిబ్బందిని అడిగి తెలుసుకోవాలన్నారు. బీమా పథకాల్లో చేరే ముందు వాటి ప్రయోజనాలు, ప్రీమియం, అర్హతలు, క్లెయిమ్ నిబంధనలను పూర్తిగా అర్థం చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం, బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న ఆర్థిక సేవలపై ఖాతాదారులు అవగాహన కలిగి ఉండాలని, మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా బ్యాంకును సంప్రదించాలని సూచించారు. ఖాతాదారులు బ్యాంకు నిబంధనలను పాటిస్తూ, రుణాలు మరియు బీమా సదుపాయాలను సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా ఆర్థికంగా ప్రయోజనం పొందవచ్చని ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ ఎం. రవి కుమార్ పేర్కొన్నారు.



## ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్

బెల్లంపల్లి అక్టోబర్ 9 విజన్ ఆంధ్ర: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం బెల్లంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, ఓటరు జాబితా సవరణలో భాగంగా నిర్వహిస్తున్న హియరింగ్ ప్రక్రియపై సమీక్షించారు.

మ్యాపింగ్ కాని, అసాధారణ వివరాలున్న ఓటర్ల నుంచి నిబంధనల ప్రకారం ధ్రువపత్రాలు స్వీకరించి పరిశీలించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండాలని, అనర్హుల పేర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

## విద్యార్థులకు భరోసా.. ఖాతాలతో బాసట!



గాదిగూడ, అక్టోబర్ 09(విజన్ ఆంధ్ర ): దూర గ్రామాల నుంచి ఆటోల్లో పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అండగా అర్జుని మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు నిలిచారు. ప్రభుత్వం అందించే రవాణా ఆర్థిక సాయం పొందేందుకు 24 మంది విద్యార్థులకు గ్రామీణ బ్యాంకు ఖాతాల ఏర్పాటుకు చొరవ తీసుకున్నారు. పాఠశాలలోనే బ్యాంకు అధికారులతో మాట్లాడి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మెస్రం శేఖర్‌బాబు ప్రధానోపాధ్యాయురాలు జాదవ్ జ్యోతి కృషి చేస్తున్నారు.

## చేగుంట ఆంధ్రజ్యోతి రిపోర్ట్ పరామర్శించిన ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

చేగుంట అక్టోబర్ 10 విజన్ ఆంధ్ర : చేగుంట ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కసబోయిన సుధాకర్‌ను పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాలు విరిగి విషయం తెలుసుకొని సుధాకర్ ఇంటికి వచ్చి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపిన ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి చేగుంట మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు రాజిరెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్,డిష్ రాజు,సుభాష్ రెడ్డి,చేగుంట 1వ వార్డు మెంబర్ మంచికట్ల వంశీ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గుంతల రోడ్డుపై బీజేపీ సమరం!

**-గంటపాటు రాస్తారోకో.. నిలిచిన రాకపోకలు**

**- మరమ్మతులు చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్..**

**- ఎస్ఐ జోక్యంతో ఆందోళన విరమణ**



నార్నూర్, అక్టోబర్ 09(విజన్ ఆంధ్ర ): గుంతలమయమైన రహదారికి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు శుక్రవారం మాంకాపూర్ గ్రామం వద్ద రాస్తారోకో నిర్వహించారు. తడిహత్నూర్ నుంచి నార్నూర్ వరకు రహదారి అధ్వానంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు గంటపాటు ఆందోళన కొనసాగడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఎస్ఐ శ్రీ సాయి జోక్యం చేసుకుని నాయకులతో మాట్లాడటంతో ఆందోళన విరమించారు.

ప్రమాదాలకు నిలయంగా రహదారి

తడిహత్నూర్ నుంచి నార్నూర్ వరకు రహదారిపై భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు భిక్షపతి రాథోడ్ తెలిపారు. తరచూ ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి మరమ్మతుల కోసం కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందన లేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చాలుకర్ ప్రకాశ్, నాయకులు రాజు రాథోడ్, శ్రావణ్, దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన

## దుబ్బాక నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మను ..



చేగుంట అక్టోబర్ 10 విజన్ ఆంధ్ర : దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలి ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్లు రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మార్కెట్ కమిటీలు ఎదుర్కొంటున్న సమస్యలను, మార్కెట్ల అభివృద్ధికి అవసరమైన చర్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధి, మార్కెట్ కమిటీల బలోపేతం తదితర అంశాలపై మంత్రితో చర్చించి, సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు.

ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్లు పలు సమస్యలను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. మార్కెట్ కమిటీల సమస్యల పరిష్కారానికి సంబంధించిన అంశాలను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకునే దిశగా మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధి, మార్కెట్ కమిటీల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ భేటీ జరిగినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ (అమర్) రెడ్డి,దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావు, దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలపొరం కనకయ్య,మిరుదొడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ అవసరాలకు తగినట్లు ప్రజా రవాణా

రాకపోకలు సాగించే ప్రదేశాల నుంచి మెట్రో, ఎంఎంటీఎస్, బస్ స్టేషన్లతో అనుసంధానించేలా పీఆర్టీ ఉండేలా డిజైన్ చేయాలని సీఎం సూచించారు. ప్రపంచంలోని అత్యుత్తమ పీఆర్టీలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో ముఖ్యమైన కాలనీల ఎంపిక, అత్యాధునిక సాంకేతికత, నిర్వహణకు పెద్ద పీట వేయాలన్నారు. క్యూర్ పరిధిలో వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరిగేలా, రహదారుల్లో సజావుగా రాకపోకలు సాగించేలా ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వేతో రాకపోకలు మరింత సజావుగా సాగేలా తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వేకు వివిధ కాలనీలు, రహదారుల నుంచి వచ్చే రహదారులు కలిసే చోటుతో పాటు ఫ్రీ లెఫ్ట్, యూటర్న్ ల విషయంలో తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. యూటిలిటీస్ తరలింపును వేగవంతం చేసి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీ చెక్ పోస్టు వైపు ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముంబయి వంటి నగరాల్లో ఏడాదిలోపే పనులు పూర్తవుతున్నాయని, అక్కడి వినియోగిస్తున్న సాంకేతికత, పనుల తీరుపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ప్రారంభించిన పనులు ఏడాదిలోపు పూర్తయ్యేలా చూడాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్-ముంబయి బుల్లెట్ ట్రైన్ మార్గానికి సమాంతరంగా రేడియల్ రోడ్డు నిర్మాణంపై అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శంకర్‌పల్లి-చేవెళ్ల మధ్య ఇప్పుడు ఉన్న రహదారుల విస్తరణతో పాటు నూతన రోడ్ల నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. రీసైకిల్డ్ వాటర్ వినియోగానికి సంబంధించిన పనులు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. 500 ఎంఎల్‌డీ రీసైకిల్డ్ వాటర్ వినియోగానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ, చందన్‌వల్లి, ఆలూరులోని డాటా సెంటర్లు, ఇతర పరిశ్రమలు రీసైకిల్డ్ వాటర్ వినియోగించుకునేందుకు వీలుగా పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. హైరైజ్ బిల్డింగుల నిర్మాణం, ల్యాండ్ స్కేప్స్, పార్కుల్లో రీసైకిల్డ్ వాటర్ వాడేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

క్యూర్ చట్టం అమలుకు సంబంధించి హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లు, హైడ్రా, వాటర్ బోర్డు, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల కార్యాలయాల పనులు వేగవంతం చేయాలని సీఎం సూచించారు. సమీక్షలో సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ సలహాదారు ఎన్‌వీఎస్ రెడ్డి, అదనపు మేనేజింగ్ డైరెక్టర్ అజిత్ రెడ్డి, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల కమిషనర్లు ఆర్.వి.కర్ణన్, సృజన, వినయ్ కృష్ణారెడ్డి, వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూర్ పీఎం శ్రీ బాలికల పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**- విద్యార్థినులకు బహుమతులు అందజేసిన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్**



భిక్కనూరు, అక్టోబర్ 09 ( విజన్ ఆంధ్ర ) : మండల కేంద్రంలోని పీఎం శ్రీ బాలికల పాఠశాలలో బతుకమ్మ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సాంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. తెలంగాణ జానపద గీతాలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భి క్కనూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ ఉత్తమ బతుకమ్మలను రూపొందించిన విద్యార్థినులకు సాంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్న బాలికలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థినులు చదువుతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకుని, వాటిని భావితరాలకు అందించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ, రాజా గంగారెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థినులు తెలుసుకోవాలని పూల ప్రాధాన్యతను గుర్తిస్తూ ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, శ్రీపాల్ రెడ్డి, అనిల్, రఘు, రేఖ, రామలక్ష్మి, చంద్రిక, సుధ తదితరులు పాల్గొన్నారు.





## కాసాల శివారులో గల విజ్ఞాన్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

విజన్ ఆంధ్ర. హత్నూర : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని విజ్ఞాన్ పాఠశాలలో శుక్రవారం నాడు పండుగ వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు రంగురంగుల పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలలో పాల్గొన్నారు విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ ఆడుతూ గొప్పతనాన్ని చాటి చెప్పారు పాఠశాల ఆవరణలో బతుకమ్మ పాటలతో విద్యార్థుల సందడితో కళకళలాడింది బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు పకృతి ప్రేమకు పూల వైభవానికి ప్రతీక అని ఉపాధ్యాయులు తెలిపారు మన సాంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించడంతోపాటు విద్యార్థుల్లో ఐక్యత సమస్య విలువలు పకృతి పట్ల ప్రేమను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రశేఖర్ తో పాటు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## మాంటిస్సోరిలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 9 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలను పాఠశాల విద్యార్థులు, మహిళ ఉపాధ్యాయులు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో సందడి చేశారు. దీంతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.
అనంతరం ప్రిన్సిపల్ అబ్దుల్ మన్నన్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులకు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతోపాటు ప్రకృతి పరిరక్షణ ప్రాముఖ్యతను తెలియజేయడంలో ఇలాంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారు. పూల పండుగ ప్రత్యేకతను విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు షాజు థామస్, కె. రవీందర్, ఏహెచ్ఎం సునీల కుమారి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**పొట్లపల్లి రాజన్న హుస్నాబాద్ ఎల్లమ్మ దేవాలయాల్లో**

## అభివృద్ధి పనులపై సమీక్ష

**ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి హెడ్ క్వార్టర్స్ సహాయ కార్యదర్శి వి విజయరామారావు**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 9 : ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా సంగారెడ్డి హెడ్ క్వార్టర్స్ సహాయ కమిషనర్ వి. విజయరామారావు శుక్రవారం రోజున హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వర స్వామి దేవస్థానం, హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా పొట్లపల్లి స్వామి వారిని, శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించారు. పనుల వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఏర్పాటు చేయవలసిన సౌకర్యాల గురించి తగు సూచనలు జరిచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ పి. కిషన్ రావు, ఎల్లమ్మ దేవాలయ మాజీ చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ దేవాలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ నిరసన



భిక్కనూరు, అక్టోబర్ 9 ( విజన్ ఆంధ్ర ) : ఓట్ల తొలగింపు వ్యవహారంపై కేంద్ర ఎన్నికల కమిషన్ తీరును నిరసిస్తూ భిక్కనూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ల జాబితా నుంచి ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపిస్తూ ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తున్న కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.
మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగనగర్ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఎన్నికల కమిషన్ తీరుపై తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, అర్హులైన ఓటర్ల ఓట్లు తొలగించబడితే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం దెబ్బతింటుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో భిక్కనూరు గ్రామ సర్పంచ్ బల్యాల రేఖా సుదర్శన్, తిప్పాపూర్ సర్పంచ్ లింగారెడ్డి, భిక్కనూరు సింగిల్ విండో అధ్యక్షుడు గంగల భూమయ్య, మైపాల్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మద్దూర్ రవి, చామర్తి రాజు, జాగల కిరణ్, సురేందర్ రెడ్డి, గూడెం కాల్ రెడ్డి, సంతోష్ గౌడ్, నాగి రమేష్, నాగనగర్ మల్లారెడ్డి, సంజీవులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.
అలాగే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నిరసనలో పాల్గొన్నారు. ఓటర్ల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఓట్ల తొలగింపుపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

# పూల పండుగతో పాఠశాలలో సందడి

నల్లబెల్లి, అక్టోబర్ 9(విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుక సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మేరీ ఉషారాణి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. పూలను పూజించే ఈ పండుగ ప్రకృతితో మానవుడికి ఉన్న అనుబంధాన్ని చాటిచెబుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ భావితరాలకు వాటి గొప్పతనాన్ని తెలియజేయాలని సూచించారు. పాఠశాలలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, సృజనాత్మకత పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో



కరస్పాండెంట్ మరియా దాస్, వైస్ ప్రిన్సిపల్ కుమారస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# సిద్ధార్థ విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

భిక్కనూర్, అక్టోబర్ 09 ( విజన్ ఆంధ్ర ) : సిద్ధార్థ విద్యాలయంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందని తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. విద్యార్థులు తమ సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకొని వాటిని భావితరాలకు అందించాలని సూచించారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బతుకమ్మ పండుగ విశిష్టతను చాటిచెప్పేలా నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించాయి.

# "వాయిదాల పద్ధతిని రద్దు చేయాలి



సంగారెడ్డి జిల్లా ఎస్‌జిటియు జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ పటేల్ డిమాండ్ విజన్ ఆంధ్ర (హత్నూర.)ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఎస్ జి టి యు అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని జూరా ఉద్యోగులకు చెల్లించాల్సిన కరువు భత్యం (జూరా) బకాయిలను వాయిదాల పద్ధతిలో కాకుండా ఒకేసారి చెల్లించాలని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం (ఎస్‌జిటియు) సంగారెడ్డి జిల్లా శాఖ ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఇటీవల రెండు జూరా వాయిదాలను మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం స్వాగతించదగిన పరిణామమే అయినప్పటికీ, వాటికి సంబంధించిన బకాయిలను దీర్ఘకాలిక వాయిదాల్లో చెల్లించాలనే నిర్ణయం జూరా ఉద్యోగులకు పూర్తి స్థాయిలో ఆర్థిక ప్రయోజనం చేకూర్చదని ఎస్‌జిటియు అభిప్రాయపడింది. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, కుటుంబ నిర్వహణ ఖర్చులు, పిల్లల విద్య, వైద్య ఖర్చుల నేపథ్యంలో ఉద్యోగులకు రావాల్సిన జూరా బకాయిలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయి. ఉద్యోగుల శ్రమకు ప్రతిఫలంగా రావాల్సిన ఈ ఆర్థిక ప్రయోజనాలను దీర్ఘకాలం పాటు వాయిదాల్లో చెల్లించడం కంటే ఒకేసారి అందించడం ద్వారా వారికి తక్షణ ఆర్థిక ఉపశమనం కలుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జూరా ఉద్యోగులకు సంబంధించిన జూరా బకాయిల్లో PRAN ఖాతాలకు జమ చేయాల్సిన మొత్తాన్ని నిబంధనల ప్రకారం జమ చేస్తూనే, మిగిలిన బకాయిలను నెలవారీ వాయిదాల్లో కాకుండా ఒకే విడతలో చెల్లించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని SGTU కోరుతోంది. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వారి హక్కు. వాయిదాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితిని నివారించి, జూరా ఉద్యోగులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి.

# వండర్ కిడ్ సాయి లోహిత్ మేధాశక్తి అద్భుతం

### : మాజీ మంత్రి జోగు రామన్న ప్రశంసలు

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 09 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ పట్టణానికి చెందిన రెండవ తరగతి విద్యార్థి, వండర్ కిడ్ సాయి లోహిత్ ప్రదర్శిస్తున్న అసాధారణ ప్రతిభ పట్ల మాజీ మంత్రి జోగు రామన్న హర్షం వ్యక్తం చేశారు. శాంతినగర్‌లోని తన నివాసంలో సాయి లోహిత్‌తో పాటు ఆయన తండ్రిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. చిన్న వయసులోనే ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కార్యకలాపాలపై ఆసక్తి చూపడంతో పాటు, ప్రపంచ దేశాల పేర్లు మరియు వాటి జెండాలను అవలీలగా గుర్తుచుకుని చెబుతున్న తీరు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సాయి లోహిత్ ప్రతిభ ఆదిలాబాద్ జిల్లాకే గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంద్రత్ రమేష్, దాసరి రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# చేపూర్ క్షత్రియ స్కూల్లో బతుకమ్మ వేడుకలు

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 9 (విజన్ ఆంధ్ర)

ఆర్మూర్ మండలంలోని క్షత్రియ పాఠశాల నందు ముందస్తు బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని. క్షత్రియ విద్యార్థి సంస్థల కార్యదర్శి దేవేందర్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.

పాఠశాల స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీమతి రజిత రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి క్షత్రియ విద్యా సంస్థల డైరెక్టర్ అల్జాపూర్ శ్రీదేవి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ సందర్భంగా శ్రీమతి రజిత రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయ బతుకమ్మ ఉత్సవాలను పాఠశాలలో నిర్వహించడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు తమ పూర్వీకుల ఘన చరిత్ర తెలుస్తుందని అన్నారు. కార్యదర్శి శ్రీ అల్జాపూర్ దేవేందర్ గారు మాట్లాడుతూ శాతవాహనుల కాలం నుండి ఈ పండగను నిర్వహించుకుంటున్నామని ఈ పండగకు 2000 సంవత్సరాల చరిత్ర ఉందని అన్నారు అల్లాపూర్ శ్రీదేవి గారు మాట్లాడుతూ భారత దేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే



ఈ పండుగను నిర్వహించుకుంటున్నామని అన్నారు పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల విద్యార్థులు ప్రేరణ పొంది మంచి సంస్కరణ వంతులవుతారని అన్నారు పండుగలకు ప్రకృతి చాలా దగ్గరి సంబంధాలు ఉంటాయని అందుకు ఈ బతుకమ్మ పండగ చక్కని ఉదాహరణ అని శ్రీదేవి గారు అన్నారు చక్కని సాంస్కృతి సాంప్రదాయమైన దుస్తులతో చిన్నారులు బంగారు బతుకమ్మల చుట్టూ కలియ తిరుగుతూ గావించిన నృత్య ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో. పాఠశాల ఆధ్యాత్మిక. బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ మోడల్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

నాగర్ కర్నూల్ జిల్లా,( ఫోటో జర్నలిస్ట్, మల్లేష్ బాబు ) అక్టోబర్ 9 (విజన్ ఆంధ్ర)తెలకపల్లి మండల కేంద్రంలోని సిద్దార్థ మోడల్ స్కూల్లో బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మ పాటలుపాడి ఆడారు విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీగా జెల్ల శివకుమార్ నియామకం

**బండి రమేష్ సమక్షంలో నియామక పత్రం అందుకున్న శివకుమార్**



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 10: మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీగా జెల్ల శివకుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవన్‌లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ సమక్షంలో ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ జెల్ల శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ఎస్సీ వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.

జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన జెల్ల శివకుమార్‌కు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ప్రసన్నకుమార్, రమణ, బర్కత్ అలీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి: సిర్ర దేవేందర్

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 09 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య మరియు వాటర్ సప్లై కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం ఏఐటీయూసీ నాయకులు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంతెన కాంతారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీడీఎంఏ సర్క్యులర్ ప్రకారం మున్సిపాలిటీలో 375 మంది పారిశుద్ధ్య కార్మికులు, 167 మంది వాటర్ సప్లై కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి నెలా 1 నుంచి 10వ తేదీలోపు సకాలంలో వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ బకాయిలను వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో




యూనియన్ సలహాదారులు జి. చంద్రశేఖర్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఏ. నారాయణ రెడ్డి, నరేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన గ్రాండ్ మాస్టర్ డా. టి. గోపీ కృష్ణ కు అభినందన...

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 10: నిజాంపేట్ రోడ్ కు చెందిన కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు గ్రాండ్ మాస్టర్ డా. టి. గోపీ కృష్ణ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారిక రికార్డు ప్రయత్నంలో పాల్గొని తన మార్షల్ ఆర్ట్స్ ప్రతిభను చాటుకున్నారు. 2026 ఏప్రిల్ 26న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్స్ విభాగంలో కేవలం 20 నిమిషాల్లో 40 సార్లు కరాటే కటాను ప్రదర్శించారు. ఈ అధికారిక రికార్డు ప్రయత్నానికి సంబంధించిన సర్టిఫికెట్, పతకాన్ని సెప్టెంబర్ నాలుగో వారంలో అందుకున్నారు. ఈ సందర్భంగా కెపిహెచ్బి కాలనీ పోలీసుస్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్‌ను గ్రాండ్ మాస్టర్ డా. టి. గోపీ కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారిక ప్రయత్నానికి సంబంధించిన సర్టిఫికెట్, పతకాన్ని సీఐ గారికి చూపించారు. డా. గోపీ కృష్ణ సాధించిన ఈ ఘనతను సీఐ జి. విజయ్ కుమార్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

మార్షల్ ఆర్ట్స్ రంగంలో ఆయన చేస్తున్న సేవలు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారిక రికార్డు ప్రయత్నంలో ఆయన భాగస్వామ్యం యువతకు,




మార్షల్ ఆర్ట్స్ అభ్యాసకులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని, కఠోర సాధన, పట్టుదల, క్రమశిక్షణతో లక్ష్యాలను చేరుకోవచ్చని ఆయన ప్రయాణం తెలియజేస్తోందని విజయ్ కుమార్ అన్నారు....

# అక్షర స్కూల్ వాహన డ్రైవర్ నిర్లక్ష్యం..

## –వాహన దారులకు ఇబ్బంది..
## –పట్టించుకోని పోలీసులు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 10: కూకట్ పల్లి చిత్తరమ్మ తల్లి ఆలయం సమీపంలోని అక్షర స్కూల్ వాహనాలు ఇష్టానుసారంగా ప్రయాణిస్తూ స్థానికులకు, వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. అస్తవ్యస్తంగా ప్రయాణిస్తూ డ్రైవర్లు, అందులో పనిచేసే సిబ్బంది ఎదురుగా వచ్చే వాహన దారులపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. ఆ స్కూల్ కు సంబంధించిన వాహనాలకు సరైన అనుమతులు లేవంటూ స్థానికులు వాపోతున్నారు. వాహనం నడిపే డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఇతర అనుమతి పత్రాలు పరిశీలించే అధికారులు కరువడం తో ప్రైవేట్ స్కూల్ డ్రైవర్ ల ఆగడాలు కొనసాగుతున్నాయి. విద్యాశాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది చర్యలు లేకపోవడంతో డ్రైవర్లు ఆడిందే ఆటగా పాడింది పాటగా నడుస్తున్నాయి. అక్షర స్కూల్ డ్రైవర్లు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడంతో ఎప్పుడు ఎక్కడ ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందో నన్న భయాందోళనలతో రోడ్లపై నడిచే వాహనదారులు, పాదాచార్యులు ఆందోళన పడుతున్నారు . ఉన్నతాధికారులు పూనుకొని అస్తవ్యస్తంగా ప్రయాణించే వాహనాలను సరైన పత్రాలు లేని పాఠశాల వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నారు.






## కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం

దౌల్తాబాద్,అక్టోబర్ 9 (విజన్ ఆంధ్ర): మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశాన్ని శుక్రవారం మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు డాకోల్ల ఆంజనేయులుగౌడ్‌తో పాటు మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## హెర్బల్ క్లినిక్ ఆకస్మిక తనిఖీ

మహబూబాబాద్: జడ్చర్ల లోని RJR హెర్బల్ క్లినిక్‌ను నిబంధనలు పాటించని కారణంగా డి ఎమ్ హెచ్ ఓ డా. ఏ శ్రీనివాసులు శుక్రవారం రోజు మూసి వేయడం జరిగింది. అంతకు ముందు జడ్చర్ల పట్టణముమహబూబ్నగర్ రోడ్ లో నిర్వహిస్తున్న RJR హెర్బల్ క్లినిక్ ను తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, వైద్యుల వివరాలు, ఫార్మసీ నిర్వహణ మొదలైన అంశాలను పరిశీలించి నిబంధనలు పాటించకపోవడమును గుర్తించి,మూసివేయించడం జరిగింది. డి ఎమ్ హెచ్ ఓ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఆసుపత్రులు నడుపుతూ సేవలు అందించాలని అన్నారు. నిబంధనలు ఉల్లంగిస్తే ప్రజల ఆరోగ్యమును దృష్ట్యా చట్టప్రకారము చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమం లో నోడల్ ఆఫీసర్ డా. శివకాంత్, జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీ. జి. నర్సింహా రెడ్డి, హన్మంతు హెల్త్ ఎడ్యుకేటర్, సుభాష్ చంద్ర పాల్గొన్నారు.





## పాఠశాల ఆవరణలో పరిశుభ్రతకు చర్యలు

దౌల్తాబాద్,అక్టోబర్ 9(విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలను తొలగించి, మైదానాన్ని చదును చేయించారు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్. పాఠశాల ఆవరణలో మొలిచిన పిచ్చిమొక్కలతో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వాటిని తొలగించే చర్యలు చేపట్టారు. కాంపౌండ్ ఆవరణలో మట్టిని పోయించి చదును చేయించారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడంలో భాగంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్యామల,వార్డు సభ్యులు కుర్మ స్వామి,స్వామి గౌడ్,అక్షిత తదితరులున్నారు.




## కోనాపూర్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

దౌల్తాబాద్,అక్టోబర్ 9(విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని కోనాపూర్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బతుకమ్మ విశిష్టతను తెలియజేస్తూ సంబరాలు నిర్వహించారు.విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను పరిచయం చేయడంలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రావణి, ప్రీ ప్రైమరీ పాఠశాల సిబ్బంది కవిత, సునీత పాల్గొన్నారు.



## న్యూ ఆర్యభట్ట పాఠశాలల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

గాదిగూడ,అక్టోబర్ 09(విజన్ ఆంధ్ర ):బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం గాదిగూడ మండల కేంద్రంలోని న్యూ ఆర్యభట్ట ప్రైవేట్ పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. మెర్సీ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రంగురంగుల పూలు,తంగేడు పూలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. అనంతరం కోలాటాలతో, బతుకమ్మ పాటలతో విద్యార్థులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పండుగ సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించారు.ఉపాధ్యాయులు సైతం వయసును లెక్కచేయకుండా విద్యార్థులతో కలిసి ఆడిపాడి వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.




## జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్' శిక్షణా కార్యక్రమం

మహబూబ్‌నగర్: జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్'లో భాగంగా నిర్వహించిన కృషి సఖీల ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ముగింపు సమావేశానికి రైతు శిక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ (డి.డి) వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలు, గ్రామీణ స్థాయిలో నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలపై ఆయన కృషి సఖీలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

?ఈ సందర్భంగా డి.డి వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకంతో ఆహారం కలుషితమై మానవాళి అనేక మానసిక, శారీరక రుగ్మతల బారిన పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం రసాయనాల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ, సహజ సాంప్రదాయ పద్ధతుల్లో వ్యవసాయం చేయడాన్ని ప్రోత్సహిస్తోందని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసిన ప్రతి క్లస్టర్ గ్రామంలో 120 మంది చొప్పున, మొత్తం 1,220 మంది రైతులతో సహజ వ్యవసాయం చేయించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో ఎంపిక చేసిన కృషి సఖీల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు.




?ఈ ఐదు రోజుల శిక్షణలో ప్రకృతి వ్యవసాయంలో 5 అంచల పద్ధతి, గో ఆధారిత వ్యవసాయం, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం తయారీ, భూసార పరీక్షలు, నేల సారవంతం చేయడం, విత్తనాల ఎంపిక మరియు సహజ ఆహార పద్ధతులపై క్షేత్ర స్థాయి ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు.

?ఈ ముగింపు కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద నాయక్, డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఏడీఏలు రాంపాల్, మాధవి, శిక్షణా నిర్వాహకులు (ఎకో క్లబ్, పర్యావరణ పరిరక్షణ సంస్థ అధ్యక్షులు) చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు కృషి సఖీలు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ మండల ఎస్సీ విభాగం చైర్మన్‌గా బొర్రోళ్ల స్వామి

## - రెండోసారి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ అధిష్ఠానం



దౌల్తాబాద్,అక్టోబర్ 9(విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ పార్టీ దౌల్తాబాద్ మండల ఎస్సీ విభాగం చైర్మన్‌గా బొర్రోళ్ల స్వామి నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. స్వామిపై నమ్మకంతో పార్టీ నాయకత్వం రెండోసారి ఈ బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా బొర్రోళ్ల స్వామి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి మరోసారి బాధ్యతలు అప్పగించిన దుబ్బాక నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంజా విజయ్‌కుమార్, సిద్దిపేట జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ తప్పెట శంకర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి, ఎస్సీ వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, యూత్ కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలశేఖర్‌రెడ్డి, మంత్రి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎన్నికలు ప్రశాంతం..



**ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకుంటున్న కార్మికులు**

**- పట్టణంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో కొనసాగుతున్న పోలింగ్**

**- కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిన యాజమాన్యం మరియు పోలీసులు**

**- సాయంత్రం 5 గంటల వరకు ముగియనున్న ఓటింగ్ ప్రక్రియ**

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 09 (విజన్ ఆంధ్ర): పట్టణంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఆర్టీసీ ఎన్నికలు శుక్రవారం ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి. కార్మికులు ఎలాంటి ఆందోళనలకు తావులేకుండా, ఎన్నికల నిబంధనల ప్రకారం తమ ఓటు హక్కును ఉత్సాహంగా వినియోగించుకుంటున్నారు. ఓటింగ్ సందర్భంగా కార్మికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ యాజమాన్యం మరియు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. సాయంత్రం 5 గంటల వరకు ఈ పోలింగ్ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగనుంది.

# ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పాత్రికేయులు: మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ౕ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం**

**ౕ తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల శిక్షణ తరగతులు**

**ౕ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా ముగిసిన కార్యక్రమం**

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 09 (విజన్ ఆంధ్ర): ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ సమాజాభివృద్ధిలో పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని టీటీడీసీ హాల్‌లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన జర్నలిస్టుల శిక్షణ తరగతుల ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్‌తో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి మీడియా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తప్పుడు ప్రచారాలకు తావులేకుండా



ఎప్పుడూ వాస్తవ సమాచారాన్ని ప్రజలకు అందించాలని సూచించారు.

రైతులకు అండగా నిలవాలి:

జిల్లాలో త్వరలో పత్తి, సోయా కొనుగోళ్ల ప్రారంభం కానున్న నేపథ్యంలో, రైతులకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేయాలని ఆయన కోరారు. కొనుగోళ్లు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా రైతులకు అవగాహన కల్పించాలని, మార్కెట్ యార్డులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సమాచారంతో మీడియా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి:

జిల్లాలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న పలువురు జర్నలిస్టులు ఇప్పటికీ అద్దె ఇళ్లలోనే నివసిస్తున్నారని, వారికి తక్షణమే ఇంటి స్థలాలు మంజూరు చేసే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని ఆయన కోరారు. అలాగే, జర్నలిస్టుల ఆరోగ్య కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వర్తించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తాము కూడా ప్రభుత్వంతో మాట్లాడి పూర్తి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మీడియా అసోసియేషన్ ప్రతినిధులు మాధస్తు రాజేశ్వర్, నూకల దేవేందర్, వినోద్‌తోపాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.